

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 సంచిక : 119

Vol : 18 Issue : 119

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 4 జూలై 2026
Warangal, Saturday 4 July 2026

పేజీలు : 08 వెల రూ : 4-00

Pages : 08 Price : 4-00



WANTED

పీపుల్స్‌డైరీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్ ◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం ◆ జనగామ ◆ మహబూబాబాద్ ◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859




## మూసీముసిగా..

### మురిసిపోనున్న మూసీ నది...

- మారనున్న రూపురేఖలు
- సర్కార్ ప్లాన్ సక్సెస్ అయితే నదికి కొత్త లుక్
- ప్రతిష్ఠాత్మకంగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర ముఖచిత్రాన్ని మార్చేలా ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. భవిష్యత్తు సవాళ్లు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఏకంగా లక్షన్నర క్యూసెక్కుల గరిష్ఠ వరద ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా మూసీ నది డిజైన్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు తొలి దశ పనుల అంచనాలు, నిధుల సమీకరణ, అమలు విధానంతో కూడిన సమగ్ర నివేదికను పురపాలక శాఖ ఇటీవల మంత్రివర్గానికి సమర్పించింది.

మూసీ పునరుజ్జీవన తొలి దశ పనుల కోసం ప్రాథమికంగా రూ.7,345 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించారు. అయితే ఇందులో భూసేకరణకు అయ్యే ఖర్చులను చేర్చలేదు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్లో సింహభాగాన్ని, అంటే దాదాపు రూ.4,500 కోట్లను అంతర్జాతీయ ఆర్థిక సంస్థ అయిన ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణ రూపంలో సమీకరించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. మిగిలిన రూ.2,845 కోట్ల నిధులను రాష్ట్ర (మిగతా 2లో...)



## రక్షణ రంగానికి భారీ బూస్ట్

- సంచలన మార్పుల దిశగా అడుగులు
- పెరగనున్న త్రివిధ దళాల సామర్థ్యం
- రూ.52 వేల కోట్ల భారీ ప్రాజెక్టుకు ఆమోదం!
- సైన్యానికి లభించనున్న అత్యాధునిక రక్షణ శ్రేణి

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** భారత రక్షణ రంగ బలాన్ని, త్రివిధ దళాల పోరాట సన్నద్ధతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో రూ.52,000 కోట్ల అంచనా వ్యయంతో వివిధ కొనుగోలు ప్రతిపాదనలకు పరిపాలనా ఆమోదం లభించింది. ఆర్మీ, నౌకాదళం, వాయుసేన అవసరాల కోసం అత్యంత అధునాతన రక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఆమోదాల ద్వారా చేకూర్చనున్నారు. ముఖ్యంగా యాంటీ డ్రోన్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, క్షిపణి వ్యవస్థల వంటి అత్యాధునిక సదుపాయాలను సమకూర్చుకోవడంపై ఈ రక్షణ కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇది సరిహద్దు భద్రతను మరింత సురక్షితం చేయనుంది.

ఆర్మీకి మరిన్ని అత్యాధునిక ఆయుధాలను సమకూర్చనున్నారు. శత్రువుల ఆధునిక డ్రోన్ల నిఘాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 'ఆకాశ్ తరంగ్' యాంటీ-యూఏవీ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌ను సైన్యంలో ప్రవేశపెట్టనున్నారు. సాయుధ వాహనాల ముప్పును (మిగతా 2లో...)




## అనర్హతకు పట్టం!

### ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ఎంపికలో మాయాజాలం.?

- కార్యాలయం లేని ఏజెన్సీ... కాగితాల్లో రాజ్యం..
- అర్హతలు లేని ఏజెన్సీలకు అధికార ముద్ర?
- ఖమ్మంలో కనిపించని ఔట్సోర్సింగ్ కార్యాలయాలు..!
- ఎంపిక చేసిన ఏజెన్సీ జాబితాలో అంతా గోల్ మాల్..!
- గతంలో బ్లాక్ లిస్టులో ఉన్న ఏజెన్సీలు ఈసారి సెలెక్ట్..
- అర్హతలేని ఏజెన్సీలకు ఆ అధికారిణి పూర్తి మద్దతు?
- గతంలో పలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగులను మోసం చేసిన వైనం..!
- కాసులకు కక్కుర్తి పడి జాబితాలో చోటు కల్పించిన ఉపాధి కల్పనాధికారి..?
- ఉద్యోగుల జీవితాలతో చెలగాటం..!

కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి..!

2వ పేజీలో..



## తెలంగాణకు శుభవార్త



- వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు
- ఉత్తర తెలంగాణాలో ముసురు!
- ప్రకటించిన వాతావరణ శాఖ

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణా ప్రజలకు శుభవార్త చెప్పింది వాతావరణ శాఖ. వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఎండలు, వడగాలులలో ఇబ్బంది పడి, వర్షాల కోసం ఎదురు చూస్తున్న వారికి వర్షాలు పడతాయని చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జులై 3వ తేదీ నుండి జూలై 5వ తేదీ వరకు ఉత్తర తెలంగాణ జిల్లాలలో ముసురువానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. (మిగతా 2లో...)

### కేంద్రం తక్షణ ఆదేశాలు

## ఈ యాప్‌లను వెంటనే డిలెట్ చేయండి

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** దేశంలో ఇ-రిక్షాల భద్రతకు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ఈ రిక్షాలను వినియోగిస్తోన్న వారిని ప్రమాదంలో పడేసేలా ప్రవర్తించిన ఆకతాయిల చేష్టల నేపథ్యంలో ఐటీ మంత్రిత్వ శాఖ కీలక చర్యలు తీసుకుంది. వాటి బ్యాటరీలను రిమోట్‌తో నిలిపివేయడానికి దారితీసిన (మిగతా 2లో)

2లో

## మర్మోగిన భంభంభోలే నినాదాలు..

- అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం..
- ఆగస్టు 28 వరకు కొనసాగనున్న యాత్ర
- అధికారికంగా ప్రారంభమైన యాత్ర
- 57 రోజుల పాటు కొనసాగనున్న జాత్ర
- రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు భక్తులు



## లాం...గ్ స్టాండింగ్ జలగలు!

### పోలీస్ శాఖలో పాతుకుపోయిన అధికారులు, సిబ్బంది



**పీపుల్స్ డైరీ ప్రతినిధి వరంగల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొందరు హోంగార్డులు, కానిస్టేబుళ్లు, డ్రైవర్లు, గన్‌మెన్లు, ఎస్సై స్థాయి అధికారులు ఒకే చోట సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తూ ప్రభావం చూపుతున్నారనే చర్చ పోలీసు వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల కారణంగా ఇతర సిబ్బంది, అధికారులకు అవకాశాలు దక్కడం లేదని కొందరు పోలీసు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొత్త పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విధుల నిర్వహణ, బదిలీల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు అధికారులు కోరుతున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా ఒకే చోట కొనసాగుతున్న సిబ్బందిని బదిలీ చేసి, సీనియారిటీ, అర్హత, పరిపాలనా అవసరాలను ప్రాతిపదికగా తీసుకుని పారదర్శక విధానాన్ని అమలు చేయాలని వారు (మిగతా 2లో...)

- గత కొన్నేండ్లుగా ఒకే దగ్గర విధులు నిర్వహణ
- హోం గార్డు నుండి మొదలు ఎస్సై స్థాయి వరకు పాగా
- ఇతరులకు అవకాశం లేకుండా, రాకుండా పైరవీ మంత్రం?
- ట్రాఫిక్ విభాగంలోనూ లాంగ్ స్టాండింగ్ సిబ్బంది
- నూతన కమిషనర్ దృష్టిసారించాలి...

పీపుల్స్‌డైరీ
వరంగల్
శనివారం, 4 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 119


# అనర్హతకు పట్టం!




- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ఎంపికలో మాయాజాలం.?
- కార్యాలయం లేని ఏజెన్సీ... కాగితాల్లో రాజ్యం..
- అర్హతలు లేని ఏజెన్సీలకు అధికార ముద్ర?
- ఖమ్మంలో కనిపించని ఔట్సోర్సింగ్ కార్యాలయాలు..!
- ఎంపిక చేసిన ఏజెన్సీ జాబితాలో అంతా గోల్ మాల్..!
- గతంలో బ్లాక్ లిస్టులో ఉన్న ఏజెన్సీలు ఈసారి సెలెక్ట్..
- అర్హతలేని ఏజెన్సీలకు ఆ అధికారిణి పూర్తి మద్దతు...?
- గతంలో పలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగులను మోసం చేసిన వైనం..!
- కాసులకు కక్కుర్తి పడి జాబితాలో చోటు కల్పించిన ఉపాధి కల్పనాధికారి..?
- ఉద్యోగుల జీవితాలతో చెలగాటం..!
- కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి..!

**ఖమ్మం జిల్లా ప్రతినిధి- పీపుల్స్ డైరీ**

ఖమ్మం జిల్లాలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఎంపికలో నిబంధనలు, అర్హతలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా జరిగినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను దక్కించుకోవడం కోసం తమ పలుకుబడితో కొంతమంది తెగ ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. చట్టపరంగా నియమ నిబంధనల ప్రకారం... ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వారు ఎవరైనా సరే ముఖ్యంగా 3 నుంచి 4 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.. అన్ని టాక్స్‌లు సకాలంలో చెల్లించాలి, ఉద్యోగులకు వేతనాలు సకాలంలో అందించాలి.. కానీ అనుభవం లేకున్నా, ఏటువంటి టాక్స్ లు చెల్లించకుండా కనీసం ఖమ్మం జిల్లాలో ఎక్కడ కానీ, నగరంలో కానీ ఒక్క అవుట్సోర్సింగ్ కార్యాలయం కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది... కార్యాలయాలు లేని, ఎటువంటి టాక్స్ లు చెల్లించని, అనుభవం లేని వారికి అర్హత కల్పించడం వెనక అత్యంతరం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మారింది.. ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను దక్కించుకోవడం కోసం భారీగా ముడుపులు అందజేసినట్లు విశ్వసనీయ నమ్మదగిన సమాచారం... కొందరైతే తాము సిఎంఓ నుంచి పైరవీలు చేసుకున్నామని గొప్పలు చెప్పుకుంటున్నట్లు తెలుస్తుంది... దీంతో ఔట్సోర్సింగ్ ఏజెన్సీల విషయంలో ఎవరికి వారే ఆశల్లో తెలియాడుతున్నట్లు తెలుస్తుంది.. ఇదంతా బాగానే ఉన్నా ఇంతకీ ఇటీవల అధికారులు సెలెక్ట్ చేసిన ఆ 21 ఔట్సోర్సింగ్ ఏజెన్సీలకు అర్హత ఉందా..? అసలు ఖమ్మంలో కార్యాలయాలు ఉద్యోగులకు అందుబాటులో ఉన్నాయా..? అనే చర్చ కొనసాగుతుంది.. అధికారులు సెలెక్ట్ చేసిన 21 ఔట్సోర్సింగ్ ఏజెన్సీల కార్యాలయాలు ఖమ్మంలో ఒక్కటి కూడా కనిపించకపోవడంపై పలువురికి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి...

ఎందుకంటే ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు ఉంటే వారికి చికిత్స కోసం హెల్త్ కార్డు వర్తిస్తుంది.. హెల్త్ కార్డు కొరకు ఉద్యోగులు ఏజెన్సీ కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగినా కనిపించని ఆఫీసులు పేరుకే కార్యాలయ చిరునామాలు, అందుబాటులో లేని పలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యం, ఖమ్మంలో ఏజెన్సీ కార్యాలయాలు లేనందున, సకాలంలో ఈఎస్ఐ చెల్లించనందున పలువురు ఉద్యోగులు చికిత్సపరంగా ఇబ్బంది పడుతున్నారు. తాజాగా ఎంపిక చేసిన ఏజెన్సీ జాబితాలో కొన్ని ఏజెన్సీలు ఈఎస్ఐ, ఈపిఎఫ్ కేంద్ర ప్రభుత్వం ద్వారా చెల్లించాల్సిన నగదును కట్టనందున నోటీసులు జారీ చేశారు, బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగింది... గతంలో ఉద్యోగులు ఆ ఏజెన్సీ పై ఆనాటి జిల్లా కలెక్టర్ కి కుడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా అర్హత లేని ఆ ఏజెన్సీ పై ఆ జిల్లా ఉపాధి కల్పనాధికారి కి మమకారం ఎక్కువనుకుంటా ఏటువంటి చర్యలు తీసుకోకుండా మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ... కాసులకు కక్కుర్తి పడి... లక్షలల్లో డబ్బులు తీసుకొని అర్హత లేని ఆ ఏజెన్సీ లను ఎంపిక చేసి ఉద్యోగుల జీవితాలతో చెలగాటం మాడుతుందని ఉద్యోగులు మండిపడుతున్నారు.. గతంలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీలో జరిగినటువంటి అవినీతి అక్రమాలు, అవకతవకలు, సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జిల్లా ఉపాధికల్పనాధికారి పై చర్యలు తీసుకొని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

# లాం...గ్ స్టాండింగ్ జలగలు...!

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడుతున్నారు.

మరోవైపు, సీనియారిటీ కంటే పైరవీలు, సిఫార్సులు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు తమకు అనుకూలమైన స్థానాలకు బదిలీలు పొందేందుకు మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారని, ఇందుకోసం అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయనే ప్రచారం పోలీసు వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

గన్‌మెన్లు, హోంగార్డులు, కానిస్టేబుళ్లు, డ్రైవర్ల బదిలీల్లో కూడా కొందరు మధ్యవర్తిత్వం వహిస్తున్నారనే సమాచారం విశ్వసనీయ వర్గాల ద్వారా వినిపిస్తోంది. వాహనాల మరమ్మతుల ఒప్పందాలు, ఇతర ప్రభావాలను ఉపయోగించుకుని కోరుకున్న పోస్టింగులు పొందుతున్నారనే చర్చ కూడా అంతర్గతంగా కొనసాగుతోంది. ఈ వ్యవహారాలు నిజమైతే శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశాలుగా మారే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అయితే, పోలీస్ శాఖలో పారదర్శకత, సమాన అవకాశాలు, జవాబుదారీతనం మరింత బలోపేతం కావాలంటే బదిలీల వ్యవస్థను పూర్తిగా సమీక్షించాల్సిన అవసరం ఉందని అధికారులు, సిబ్బంది సూచిస్తున్నారు. ఒకే చోట ఎక్కువకాలం పనిచేస్తున్న



వారి వివరాలను పరిశీలించి, అవసరమైన చోట రొటేషన్ విధానాన్ని అమలు చేస్తే శాఖలో సమర్థవంతమైన పరిపాలనతో పాటు సిబ్బందిలో ఉత్సాహం పెరుగుతుందని వారు భావిస్తున్నారు.

నూతన పోలీస్ కమిషనర్ ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, బదిలీల్లో పూర్తి పారదర్శకత తీసుకురావడంతో పాటు అన్ని స్థాయిల సిబ్బందికి సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతారని పోలీసు వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

**వర్ధన్నపేట పరిధిలో లాంగ్ స్టాండింగ్ అధికారి**

**వివరాలు : వచ్చే సంచికలో**

# మర్మోగిన భంభంభోలే నినాదాలు..

- అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం..
- ఆగస్టు 28 వరకు కొనసాగనున్న యాత్ర
- అధికారికంగా ప్రారంభమైన యాత్ర
- 57 రోజుల పాటు కొనసాగనున్న జాత్ర
- రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు భక్తులు

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : పవిత్రమైన అమర్‌నాథ్ యాత్ర భంభంభోలే నినాదాలతో మొదలైంది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమైంది. జమ్మూకశ్మీర్‌లోని దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3880 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర అమర్‌నాథ్ గుహకు తొలి విడత భక్తులు బాల్తాల్, నువ్వాన్ బేస్ క్యాంపుల నుంచి బయల్దేరారు. సహజసిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని భక్తులు దర్శించుకుంటారు.

ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర మొత్తం 57 రోజుల పాటు సాగనుంది. జూలై 3న ప్రారంభమైన ఈ యాత్ర ఆగస్టు 28న ముగియనుంది. యాత్ర సాఫీగా సాగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. భక్తులు రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు చేరుకుంటారు. అందులో ఒకటి 48 కిలోమీటర్ల నువ్వాన్ – పహల్గామ్ మార్గం, మరొకటి 14 కిలోమీటర్ల బాల్తాల్ మార్గం ద్వారా యాత్ర కొనసాగుతోంది.

అనంత్‌నాగ్ జిల్లాలోని నువ్వాన్ బేస్ క్యాంప్, గందర్‌బల్ జిల్లాలోని సోనమార్గ్ సమీపంలోని బాల్తాల్ బేస్ క్యాంప్ నుంచి పెద్ద సంఖ్యలో యాత్రను ప్రారంభించారు. ఆయా జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లు తొలి బృందాలకు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. జమ్మూలోని భగవతి నగర్ యాత్ర బేస్ క్యాంప్ నుంచి గురువారం 4809 మంది భక్తులతో కూడిన తొలి బృందాన్ని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి భక్తులను పంపించారు. ఈ బృందం మధ్యాహ్నానికి కశ్మీర్ లోయకు చేరుకోగా.. స్థానిక ప్రజలు, అధికారులు స్వాగతం పలికారు.

అమర్‌నాథ్ యాత్రను దృష్టిలో ఉంచుకుని వేలాది మంది జమ్మూకశ్మీర్ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇతర పారామిలటరీ బలగాలను కూడా భారత ప్రభుత్వం మోహరించింది. యాత్ర మార్గాలపై డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా నిఘా కూడా ఉండనుంది. భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. అన్ని మార్గాల్లోనూ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మహిళలు కూడా ఈ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.





# మూసీముసిగా...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం రాబోయే రెండేళ్ల బడ్జెట్‌లో విడతల వారీగా విడుదల చేయాలని ప్రతిపాదించింది. ఒకవేళ నిధుల కొరత ఏర్పడితే, మూసీ అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల విక్రయం లేదా లీజింగ్ ద్వారా సమీకరించే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు.

మొత్తం 55 కిలోమీటర్ల మేర సాగే ఈ మూసీ కారిడార్ అభివృద్ధిని ప్రభుత్వం రెండు దశల్లో పూర్తి చేయనుంది. ఇందులో భాగంగా తొలి దశలో అత్యంత కీలకమైన 21 కిలోమీటర్ల మేర పనులను ప్రారంభించనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న 9.2 కిలోమీటర్లు, అలాగే ఉస్మాన్‌సాగర్, గండిపేట నుంచి బాపూఘాట్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల పరిధిని మొదటి విడతలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారు.

**వందేళ్ల వరదపై శాస్త్రీయ అధ్యయనం!**

భవిష్యత్తులో హైదరాబాద్‌కు వరద ముప్పు లేకుండా చూసేందుకు ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సర్వే చేయించింది. వందేళ్లలో ఒకసారి వచ్చే అత్యంత భారీ వరద పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిపుణుల కమిటీ అధ్యయనం చేసింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల గేట్లు ఎత్తినప్పుడు దిగువకు వచ్చే గరిష్ఠ ప్రవాహాలపై రూర్కీలోని ప్రసిద్ధ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ' (చీ×ఎ) అభిప్రాయాలను కూడా సేకరించారు. బాపూఘాట్ వద్ద గరిష్ఠంగా 1.5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని నిపుణులు తేల్చడంతో, ఆ నీరంతా నగరంలోకి ముంచెత్తకుండా సాఫీగా సాగిపోయేలా నది వెడల్పు, లోతు, బ్యూటిఫికేషన్ డిజైన్లను లాక్ చేశారు.

# ఘట్‌కేసర్‌లో ఘోర విషాదం..

## రైలు కిందపడి దంపతుల మృతి..

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన రైలు కిందపడి భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గురువారం రాత్రి జరిగిన ఈ ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రైల్వే పట్టాలపై రెండు మృతదేహాలు పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే రైల్వే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. మరణించిన దంపతులను రవి కుమార్, శిరీషగా గుర్తించారు. వీరిద్దరి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా చెన్నారావుపేట మండలం పరిధిలోని పాపాయిపేట గ్రామం. అయితే వీరు ఉపాధి నిమిత్తం హైదరాబాద్ నగరానికి వలస వచ్చి.. ప్రస్తుతం హయత్‌నగర్ సమీపంలోని కుంట్లూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. గురువారం రాత్రి సమయంలో ఘట్‌కేసర్ – బీబీనగర్ రైల్వే మార్గంలోని ఎన్ఎఫ్‌సీ పరిసర ప్రాంతంలో వీరు రైలు కిందపడ్డారు. ప్రమాద తీవ్రతకు దంపతుల శరీరాలు ఛిద్రమై పట్టాలపై పడిపోయాయి.

అసలు వీరు కుంట్లూరు నుంచి ఘట్‌కేసర్ రైల్వే ట్రాక్ వరకు ఎందుకు వచ్చారు? ఇది ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనా లేక కుటుంబ కలహాలు లేదా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. దంపతుల మరణవార్త తెలియగానే వారి స్వగ్రామమైన పాపాయిపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# రక్షణ రంగానికి భారీ బూస్ట్...

(మొదటి పేజీ తరువాయి)

తిప్పికొట్టడానికి పదాతి దళ సామర్థ్యాన్ని పెంపొందించే 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ–ట్యాంక్ గైడెడ్ మిస్సైల్' వ్యవస్థలు సహాయపడతాయి.

వైమానిక ముప్పుల నుంచి రక్షణ కల్పించేందుకు సహాయపడే మీడియం రేంజ్ సర్ఫేస్–టు–ఎయిర్ మిస్సైల్ (వీ=ూావీ) ఆయుధ వ్యవస్థకు కూడా ఆమోదం లభించింది. సైన్యం ఉపయోగించే అత్యాధునిక యుద్ధ ట్యాంకుల ప్రాణనష్టాన్ని నివారించడానికి, వాటి మనుగడను పెంచడానికి 'యాక్టివ్ ప్రొటెక్షన్ సిస్టమ్' సిస్టమ్ కొనుగోళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

అత్యంత సున్నిత, సంక్లిష్ట వాతావరణంలో పనిచేసే మల్టీ స్పెక్ట్రల్ సెన్సింగ్ కలిగిన వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (ఎ–ూనూ=ూణూ) రక్షణ కవచంలా పని చేస్తుంది. తక్కువ ఖర్చుతో, అధిక వినాశకర శక్తి ఉన్న జెట్ ఆధారిత కమికాజే డ్రోన్ వ్యవస్థను కూడా సైన్యం సొంతం చేసుకోనుంది.


**నౌకాదళం, వైమానిక దళాల సామర్థ్యాలకు ప్రాధాన్యం**

భారత నౌకాదళం (నేవీ) బలోపేతం కోసం రక్షణ కొనుగోళ్ల మండలి కీలక కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శత్రు నౌకల కదలికలను నిరోధించేందుకు మల్టీ ఇన్‌ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ (వీ×+వీ) రక్షణ శిబిరంలో చేరనుంది. దీనితో పాటు సముద్ర విస్తీర్ణంలో నిరంతర నిఘా కోసం నావల్ షిప్‌బోర్న్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్ (చీూఖూూా) ఉపయోగపడుతుంది. నౌకల ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్ మోటార్లను సురక్షితంగా పరీక్షించడానికి ల్యాండ్ బేస్డ్ టెస్టింగ్ ఫెసిలిటీ (ూదీఖీ)ని కూడా ఏర్పాటు చేయనున్నారు.

# ఈ యాప్‌లను వెంటనే డిలెట్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మొబైల్ యాప్‌లపై నిషేధం విధించింది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ల నుంచి బీఏటీ– బీఎంఎస్, ఇ–పోచ్, లీ–యాన్, లాసిజీ అనే యాప్‌లను తక్షణమే తొలగించింది. ఆయా యాప్ లన్నీ కూడా చాలా కాలంగా ప్లే స్టోర్లలో అందుబాటులో ఉంటోన్నాయి. ఇ- రిక్షాలకు వినియోగించే బ్యాటరీల పనితీరును పర్యవేక్షించడానికి, బ్లూటూత్ ద్వారా లిథియం అయాన్ బ్యాటరీల వోల్టేజ్, వాటి టెంపరేచర్, ఛార్జింగ్ సైకిల్స్ వంటి సాంకేతిక వివరాలను తెలుసుకోవడానికి వాటిని రూపొందించారు. వీటిలో ఎటువంటి సెక్యూరిటీ పాస్‌వర్డులు గానీ భద్రతా ప్రమాణాలు లేకపోవడం పెద్ద సమస్యగా పరిణమించింది.



బ్లూటూత్ పరిధిలో ఉన్న ఎవరైనా ఎటువంటి అనుమతి లేకుండానే ఈ యాప్‌ల ద్వారా తమకు సమీపంలో ఉన్న ఈ–రిక్షా బ్యాటరీలకు కనెక్ట్ కావచ్చు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ఆకతాయిలు.. ప్రయాణికులతో వెళ్తున్న ఈ–రిక్షాల బ్యాటరీలను 10 నుంచి 15 మీటర్ల దూరం నుంచే స్విచ్ఛాఫ్ చేస్తోన్నారు. దీనివల్ల నడిరోడ్డుపై వాహనాలు ఆగిపోయి డ్రైవర్లు అయోమయానికి గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటోన్నాయి. వీటికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో భద్రతపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి.

షెన్‌జెన్ గ్రెనెర్జీ టెక్నాలజీ అభివృద్ధి చేసిన బీఏటీ–బీఎంఎస్ యాప్ ద్వారా బ్యాటరీ వినియోగాన్ని సులభంగా కంట్రోల్ చేయవచ్చు. బ్యాటరీల మెయింటెనెన్స్ కోసం దీనిని తయారు చేసినప్పటికీ, ఎవరికీ తెలియకుండా రిక్షాలను ఆపేసే అవకాశం ఉండటంతో ఇది తీవ్రమైన ప్రజా భద్రతా ముప్పుగా మారింది. దీనివల్ల ప్రయాణికుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉండటంతో ఐటీ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# తెలంగాణకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాలలో పింక్ అలెర్ట్ జారీ చేశారు. ఇక్కడ రోజుకు 100 నుంచి 120 మి.మీ వరకు అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. రెడ్ అలర్ట్ జారీ అయిన ప్రాంతాల్లో రోజుకు 50 నుంచి 80 మి.మీ భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పలు జిల్లాల్లో 15 నుంచి 45 మి.మీ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఇక మరోవైపు హైదరాబాద్లో కూడా వర్షాలు కురుస్తాయి అని వాతావరణ శాఖ పేర్కొంది.

**హైదరాబాద్ లో మోస్తరు వర్షాలకు ఛాన్స్**

భాగ్యనగరంలో మూడు రోజుల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని వెల్లడించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిరుజల్లులు, సాయంత్రం నుంచి రాత్రి వేళల్లో నగరవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎండిపోతున్న పంటలకు, అడుగంటుతున్న భూగర్భజలాలకు ఈ వర్షాలు ఊరట ఇస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రయాణాలు చేసేవారు వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పొలాల్లో పని చేసేవారు చెట్ల కింద ఉండకూడదని, సెల్ ఫోన్లు వాడకూడదని అంటున్నారు. ఈ వర్షాలు వ్యవసాయ రంగానికి ఎంతో మంచిదని, ఇప్పటికైనా ముసురు వర్షాలు పడి, పంటలకు కావలసిన నీరు అందితే బాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పీపుల్స్‌డైరీ
వరంగల్
శనివారం, 4 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 119


# అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**హసన్‌పర్తి, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, కంపోస్టింగ్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన పర్యావరణ సమస్యల్లో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటని, ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు తదితర వస్తువుల వినియోగం వల్ల భూమి, జలావరణ వ్యవస్థలు కలుషితమై జీవవైవిధ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 460 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుండగా, అందులో 20 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు గాలి, నీరు, భూమిలో కలుస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో ప్రతి వ్యక్తి ఏటా సుమారు 11 కిలోల ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని, ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. పర్యావరణ మిత్ర పాఠశాలగా గత 30 సంవత్సరాలుగా చెట్ల నాటకం, మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ, ప్లాస్టిక్ నిషేధ అవగాహన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ ద్వారా వివాహాలు, ఇతర కార్యక్రమాలకు ఉచితంగా స్టీల్ పాత్రలు అందజేస్తున్నామని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, మెగాస్టార్ చిరంజీవికి పాఠశాల తరఫున లేఖలు కూడా పంపినట్లు వెల్లడించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, జీవకోటిని పరిరక్షించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, రాధాకుమారి, మానస, సబిహ బేగం, గీత, వై. అరుణ, స్వప్న, జి. సంధ్య, సీహెచ్. సంధ్యారాణి, ఎల్. సరిత, ప్రవళిక, లావణ్య, దివ్య, దేవిక, సుచిత్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# విజన్ లేని నాయకత్వం చేతిలో రాష్ట్ర పాలన..

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,

**భూపాలపల్లి జూలై 03 పీపుల్స్ డైరీ :** విజన్ లేని నాయకత్వ పాలన పాలన చేతిలో రాష్ట్ర ప్రభుత్వం దిశ మారిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... రాష్ట్రానికి స్పష్టమైన విజన్, దీర్ఘకాలిక ప్రణాళిక, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ దిశ కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అదేవిధంగా జిల్లాలో కూడా ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి మొదలుకొని కింది స్థాయి వరకు ఒకటే పని. అసత్య ప్రచారాలతోటి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు తప్ప. వాస్తవాలకు దగ్గరకు పరిపాలన చేయాలనేట్టువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్టు కనబడడం లేదు. అందులో భాగంగా రాష్ట్రంలో జరిగినటువంటి అప్పు కేంద్ర ప్రభుత్వం యొక్క కమిటీ కాగ్ నివేదికలో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అప్పు విషయాలు పార్లమెంటులో ఈనాటి కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చుకోవడం కోసం గత ప్రభుత్వం అప్పులు చేసింది మేము ఆపు తీర్చడానికి సమయం సరిపోతుంది అని తప్పించుకోవడానికి దృశ్యప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగానే మొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేను అవసరమైతే తెలంగాణ భవనానికి వస్తా చర్చకు సిద్ధమా అని చెప్పడం జరిగింది. గురువారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ భవనానికి చర్చలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు. మళ్లీ మాట మార్చి వేదిక గన్పార్క్ వద్దకు రండి అక్కడ చర్చిద్దాం అని చెప్పి అక్కడికి చేరుకునేటటువంటి మా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుని మరియు టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ ప్రభుత్వానికి చాతకాక ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలతో బయటప డాలని చూస్తా ఉన్నది. అయ్యా ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల ఏడు నెలల అవుతుంది. పాలనలో సమన్వయం లేదు, అభివృద్ధి కార్యక్రమాలు లేవు, ప్రజా సమస్యల పరిష్కారంలో స్పష్టత లేదు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, పేద మరియు మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విదంగా భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం గది వద్ద మనుషుల అవయవాలను కుక్కలు పీక్కు తింటున్నాయి. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా..? ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు, ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడున్న ప్రజా ప్రతినిధులకు కళ్ళు కనబడటం లేదా..?, అధికారులు వారు ఏం చేస్తున్నారు..? ఈ వేదికగా అని నిలదీశారు. రాష్ట్రంలో 'రైతు భరోసా' పథకం ఊసే లేదని, పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలన్నీ ఈ ప్రభుత్వంలో పూర్తిగా నిలిచిపోయాయని, అర్హులకు ఏ ఒక్క పథకమూ అందడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస పర్యవేక్షణ లేదు. ప్రజల ప్రాణాలన్నా, మరణించిన వారి దేహాలన్నా ఈ




ప్రభుత్వానికి గౌరవం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ఆసుపత్రి సౌకర్యాలపై, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. ప్రజలకు అధిక ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆనాడు ఢిల్లీలోని కేంద్రమంత్రి నితిన్ ఘట్కారి ని తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి వారిని కలిసి భూపాలపల్లి పట్టణంలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్యను వివరించి బైపాస్ రోడ్డు మంజూరు చేయించడం జరిగింది. బైపాస్ రోడ్డు యొక్క స్థల సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ గెలవడంతో బైపాస్ రోడ్డు యొక్క పనులు నిలిచిపోయాయి. అంతే కాకుండా భూపాలపల్లి పట్టణంలో అభివృద్ధి మొత్తం మంజూరునగర్ నుండి చెల్పూర్ వైపు వేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగింది. దానికి నిధులు సరిపోకపోవడంతో ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి. నేటి నియోజకవర్గం ప్రజా ప్రతినిధి ఆ బిల్డింగ్ నిరుపయోగంగా ఉన్నది అక్కడ మార్కెట్ అవసరం లేదు అక్కడ ఇంకా వేరే ఏదైనా యాక్టివిటీ కొరకు ఉపయోగిద్దాం అని మాటలు మాట్లాడడం ఆశ్చర్యకరమని అన్నారు.

# హసన్‌పర్తిలో మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

## రూ.80 వేల విలువైన పల్సర్ బైక్ స్వాధీనం

**హసన్‌పర్తి, జులై 3 (పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ దొంగతనం కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 80 వేల విలువైన పల్సర్ 150 సీసీ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన పొనగంటి రాజు గత నెల 28న తన పల్సర్ బైక్‌పై ప్రయాణిస్తుండగా వంగపహాడ్ క్రాస్ రోడ్ సమీపంలోని ఓఆర్ఆర్ వద్ద పెట్రోల్ అయిపోవడంతో 'క్రిష్ బార్' వద్ద బైక్ నిలిపి నిద్రపోయాడు. ఈ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అతని జేబులోని తాళాలు తీసుకుని బైక్‌ను అపహరించాడు. బాధితుడి



ఫిర్యాదుతో హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ పి. గోవర్ధన్, సిబ్బంది బి. బావ్ సింగ్, ఎం. భరత్ కుమార్‌లు విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం భీజపూర్ జిల్లాకు చెందిన తెల్లం మహేష్ (25)గా గుర్తించారు. ఉపాధి కోసం హనుమకొండకు వచ్చిన అతడు, స్వగ్రామానికి వెళ్లేందుకు డబ్బులు లేక దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది .దొంగిలించిన బైక్‌పై స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి, బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు ఛేదనలో స్టేషన్ రైటర్లు సుమన్, మహేందర్, పూర్ణచారి, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జులై10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

- విద్యాశాఖ మంత్రిని నియమించాలి..
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు...



**భూపాలపల్లి జూలై 03 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల ఖాళీలు భారీగా పేరుకుపోయినా భర్తీ చేయడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, ప్రైవేటీకరణకు ప్రోత్సాహం ఇస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతోంది. ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించింది. విద్యార్థుల సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం దురదృష్టకరం. విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలి. జులై 10వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లేరావు బన్నీ, స్మరణ్, రాజుల శివ, దొగ్గల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

## దర్యాప్తు ప్రారంభించిన హసన్‌పర్తి పోలీసులు

**హసన్‌పర్తి, జూలై 2 ("పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న నాలుగు వరుసల జాతీయ రహదారి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-563) సమీపంలోని వ్యవసాయ భూమిలో సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు, 5.8 అడుగుల ఎత్తు ఉన్న ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతుడు తెల్లటి బనియన్, నీలం రంగు ఫార్మల్ ప్యాంటు ధరించి ఉండగా, మృతదేహం ముఖం, చేతులు పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహం వద్ద మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన నాసర్ ఖాన్ పేరిట ఉన్న డ్రైవింగ్ లైసెన్స్, ఒక పాకెట్ బుక్, కొంత నగదు లభ్యమైనట్లు వెల్లడించారు. అయితే, మృతుడి గుర్తింపు, మరణానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదని తెలిపారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతని బంధువులు ఎవరైనా ఉంటే హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ లేదా 8712685015 నంబర్‌కు సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# మిల్లర్లు బాకీ ఉన్న బియ్యాని అప్పగించాలి

## నిర్లక్ష్యం చేస్తే రెవెన్యూ రికవరీ చట్టం కింద చర్యలు..




**భూపాలపల్లి జూలై 03 పీపుల్స్ డైరీ :** డిఫాల్ట్ మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ ప్రభాకర్ శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 శాతం బియ్యం సరఫరా, 25 శాతం పెనాల్టీ వసూళ్లు, 2022-23 రబీ సీజన్‌లో వేలం వేసిన వడ్లకు సంబంధించిన బియ్యం రికవరీ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ఓఎస్డీ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి బాకీ ఉన్న బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి స్థాయిలో అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం అందజేయని మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ధాన్యం, బియ్యం రికవరీ విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బియ్యం సరఫరా ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఏఎస్‌వో వేణుగోపాల్, డీటీలు రాజు, సురేందర్‌తో పాటు డిఫాల్ట్ మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 3 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల్ పందిళ్ళ గ్రామ బ్రిడ్జి సమీపంలో. సిద్దిపేట మెదక్ నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం. ఇసుక ట్రాక్టర్ బైకు ఢీకొనడంతో అక్కన్నపేట మండలం తండాకు చెందిన సంతోష్ అనే యువకుడు పని నిమిత్తం హుస్నాబాద్ కు వస్తుండగా ఇసుక ట్రాక్టర్ డి కొట్టడంతో. అక్కడే పడిపోయాడు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రతిసారి బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతున్న కూడా. నేషనల్ హైవే కాంట్రాక్టర్లు అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. వారానికి ఒకటి ఈ బ్రిడ్జి వద్ద యాక్సిడెంట్ అవుతున్న ఉన్నాయి. హైవే అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. స్పీడు నియంత్రణ బోడు మాత్రం ఒకటి పెట్టడం జరిగింది. రీలింగ్ కానీ స్పీడ్ నియంత్రణ సూచికలు మాత్రం లేకుండా పోయాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన...



**అక్కన్నపేట, జులై 3, ( పీపుల్స్ డైరీ) :** వివాహం బంధంతో ఒకటైన నూతన వధూవరుల వివాహ వేడుకకు బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. సాయి ఏసీ కళ్యాణ మండపంలో జరిగిన చందుపట్ల నాగరాజు వాళ్ళ మేనల్లుడు అయినా రాగి సన్నీ నాథ్, శివాని ల వివాహవేడుకలో నూతన దంపతు లను కలిసి, వారిని ఆశీర్వదించారు. వధూవరులు జీవితాంతం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్కన్న పేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, చందుపట్ల నాగరాజు, అంతకు పేట సర్పంచ్ కోయడ సృజన కుమార్, సిద్దిపేట జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయకు, హుస్నాబాద్ మండల అధ్యక్షులు భుక్య సంపత్ నాయక్, వెళ్లండి రాజేంద్రప్రసాద్, చెరుకు సంపత్, మడక రవి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
శనివారం, 4 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 116


# అక్కన్నపేట స్మశాన వాటిక కబ్జా....

**భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.......**



**అక్కన్నపేట, జులై 3, ( పీపుల్స్ డైరీ ) :** అక్కన్నపేట మండల కేంద్రంలోని స్మశానవాటిక కొంతమంది కబ్జా చేసి భూ అక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్య తీసుకుని అట్టి భూమిని ప్రజల అవసరాల కోసం పరిరక్షించాలని కోరుతూ అక్కన్నపేట పంచాయతీ సెక్రటరీ కి గ్రామ సర్పంచ్ పాలకవర్గం సభ్యుల మరియు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో దరఖాస్తు ఇచ్చిన అక్కన్నపేట గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు మండలం గా ఏర్పడినటువంటి అక్కన్నపేట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకొనుటకు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని వాటిని పరిరక్షించాలని కోరినారు గతంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు పని చేసిన వారిని అక్రమంగా కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు అక్రమ కేసులు పెట్టిన వారు నేడు భూ అక్రమనలకు పాల్పడుతున్నారు కాబట్టి ఒక వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలందరూ కోరుతున్నారు.

# నూతన తహసిల్దార్ కి సన్మానం

**దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లంతకుంట జూలై03 పీపుల్స్ డైరీ :** ఇల్లంతకుంట మండలానికి నూతన తాసిల్దార్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం మెమెంటో, ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరిత గతిన అందజేయాలన్నారు. ప్రజల సమస్యల పైన సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# వడ్లూరి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన బహుజన నాయకులు



**అక్కన్నపేట, జులై 03, ( పీపుల్స్ డైరీ) :** అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామానికి చెందిన వడ్లూరి కొమురయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు. వడ్లూరు కొమురయ్య కుమారుడు వడ్లూరి తిరుపతి దళిత బహుజన అంబేద్కర్ సంఘాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు ప్రజలకు అత్యంత సన్నిహితుడు కావడంతో వారి తండ్రి మరణించిన సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి, వడ్లూరి తిరుపతిని వారి తండ్రి పెంచిపోషించిన పరిస్థితులను గుర్తుచేసుకొని తిరుపతి ఆవేదనకు గురి అయ్యారు... వారి నాన్నగారి గూర్చి తను మాట్లాడుతూ... మా నాన్నగారి ఆయన కొమురయ్య ఊరిలో ఒక పెద్ద మనిషిగా కులంలో ఒక పెద్ద మనసున్న వ్యక్తిగా అందరి మన్ననలు పొంది మా కుటుంబ సభ్యులందరినీ పెంచి పోషించి ఒక ఉన్నత స్థాయిలో నిలిపారు అని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు.... ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శిలు టి. వై.బహుజన్, కండె సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి, పత్రికా విలేకర్ కండె చక్రపాణి, బీసీ నాయకులు వేముల జగదీష్ , బహుజన విశ్లేషకులు పొన్నాల వినోద్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 3 :**అక్కన్నపేట: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అక్కన్నపేట రైతు వేదికలో హెచ్‌డీపీఎస్ విధానంలో సాగు చేసేందుకు అనువైన సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా మాట్లాడుతూ, ఎర్ర నేలలకు హెచ్‌డీపీఎస్ విధానం అత్యంత అనుకూలమని తెలిపారు. ఈ విధానంలో ఎకరాకు ఆరు విత్తన ప్యాకెట్లను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అలాగే, ఒకేసారి కోత నిర్వహించే అవకాశం ఉండటంతో కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఈ పత్తి విత్తనాలను ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. ఈ డివిజన్ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్, సర్పంచ్ జన్నారపు సంపత్, వ్యవసాయ విస్తరణ అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగర గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏనుక రాములు జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై 03 (పీపుల్స్ డైరీ ) :** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, విశ్రాంత పంచాయతీ కార్యదర్శి ఏనుక రాములు జన్మదిన వేడుకలు శుక్రవారం వంగర గ్రామంలో ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని వంగర గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు ఘనంగా కేక్ కట్ చేయించి, శాలువాలు, పూలమాలలతో ఘన సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న పలువురు వక్తలు ఏనుక రాములు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. 1984 నుండి దాదాపు 41 సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నిరంతరాయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. పంచాయతీ కార్యదర్శిగా తన సుదీర్ఘ ప్రస్థానంలో సైదాపూర్, ఎల్కతుర్తి, ధర్మసాగర్, భీమదేవరపల్లి, వేలేరు మండలాలలో బాధ్యతలు నిర్వర్తించి, నిరుపేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి ప్రజా అధికారిగా చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం నుండి విరమణ పొందినప్పటికీ, విశ్రాంతి తీసుకోకుండా వంగర గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి, నేటికీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనడం ఆయనకున్న ప్రజా పక్షపాతానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఏనుక రాములు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు భద్రత తగ్గింపు రేవంత్ ప్రభుత్వ కక్షసాధింపే

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కండే సుధాకర్**



**భీమదేవరపల్లి జూలై 3 (పీపుల్స్ డైరీ ):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర కక్షపూరిత రాజకీయాలకు తెరలేపిందని అన్నారు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కక్ష కట్టి ఆయన భద్రతను తగ్గించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనమని భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కండే సుధాకర్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి అప్రజాస్వామిక, అరాచక చర్యలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కండే సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత కక్షసాధింపులకు దిగుతోందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అధికారిగా, గురుకులాల కార్యదర్శిగా రాష్ట్రంలో అణగారిన వర్గాల గుండెల్లో అపారమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. స్వచ్ఛంద పదవీ విరమణ తర్వాత కూడా నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి హక్కుల కోసం పోరాడుతున్న గొప్ప నాయకుడి ప్రాణాలకు రక్షణ లేకుండా చేయడం దుర్మార్గం. రేవంత్ ప్రభుత్వం కేవలం ప్రవీణ్ కుమార్‌నే కాకుండా, ఆయన భార్యపై కూడా తీవ్ర కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోంది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఆమెను కక్షపూరితంగా బదిలీ చేయడం ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ప్రజాక్షేత్రంలో పర్యటించే ఒక కీలక ప్రతిపక్ష నాయకుడి భద్రతను కుదించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఆయనకు ఏ చిన్న ముప్పు వాటిల్లినా దానికి రేవంత్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కేవలం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, వేధింపులు, భద్రత తగ్గింపులకే పరిమితమైందని సుధాకర్ విమర్శించారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలను,కక్షసాధింపు చర్యలను ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని,ప్రవీణ్ కుమార్ గారి భద్రతను యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో రేవంత్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గట్టి గుణపాఠం చెప్పడం ఖాయమని కండే సుధాకర్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కోర్టు తరలించే ఆలోచన మానుకోవాలి

- **బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్...**




**హుస్నాబాద్, జులై 03, (పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోర్టు వివిధజూ మండలాలు, గ్రామాలను నుంచి వచ్చే ప్రజలకు ఇప్పటివరకు అందుబాటులో ఉంటూ న్యాయ సేవలు అందిస్తున్నది . గతంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గారు ప్రజా అభిప్రాయానికి విరుద్ధంగా కిషన్ నగర్ వద్ద ఆర్ డి ఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, వివిధ కార్యాలయాలు అక్కడికి తరలించడం జరిగింది. ఇప్పటికీ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నది. హుస్నాబాద్ మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఒక రకంగా ఆయన ఓటమికి ఇది కూడా ఒక కారణం అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పుడు మంత్రి పొన్నం ప్రజలకు సౌకర్యంగా ఉన్న కోర్టును ఉమ్మాపూర్ సరిహద్దుల్లో నిర్మించేందుకు వివిధ పార్టీల,, సంఘాల అభిప్రాయాలు ఏం తీసుకోకుండానే ప్రజలకు ఇబ్బంది కలిగే పనులు చేస్తున్నాడని బహుజన సమాజ్ పార్టీ పక్షాన పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా ఎక్కువగా ఆ రూట్ లో బస్సు సౌకర్యాలు కూడా లేవు. ఒకవేళ ఆటో కిరాయి తీసుకుని ఏదైనా కేసులో ఉమ్మాపూర్ లో నిర్మించే కోర్టు వద్దకు వెళ్లాలనుకుంటే ఆటో కిరాయి 200 తక్కువగా తీసుకునే పరిస్థితి ఉండదు. కోర్టు తరలించడం ఎవరి కొరకు చేస్తున్నారని బహుజన సమాజ్ పక్షాన పార్టీ పక్షాన అడగటం జరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కలిగే పనులు చేస్తే తగిన గుణపాఠం చెప్తారని బిఎస్పి పార్టీ పక్షాన హెచ్చరించడం జరుగుతుంది. కలెక్టర్ తో మాట్లాడి ఇచ్చిన పర్మిషన్ను రద్దు చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. బి ఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, మాజీ జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేష్, సీనియర్ నాయకులు మారపల్లి సుధాకర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు



**ఏటూరు నాగారం జూలై 3 (పీపుల్స్ డైరీ) :** ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి కన్నయ్య గూడెం మండల అధ్యక్షుడు రాంబాబు, ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన ఇల్లును ప్రారంభించిన మండల మాజీ అధ్యక్షులు ఎండీ అప్సర్. మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన సాధనపల్లి రూప ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై టెంకాయ కొట్టి రెబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాంబాబు ఈ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి టెంకాయ కొట్టి నూతన ఇల్లును ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా గారు మరియు మండల నాయకులు స్థానిక గ్రామ కమిటీ నాయకులు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారి మాట్లాడి మా లాంటి పెదవారిని గుర్తించి 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ పేరు మీద ప్రకటించి మా సొంతింటి కలలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ, మంత్రివర్యులు సీతక్కకి, ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాము, కాంగ్రెస్ పార్టీకి ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడు మా కుటుంబం ఋణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల బాణయ్య, మండల కాంగ్రెస్ నాయకులు గాయం రాజబాబు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్,మండల నాయకులు చిట్యాల అరుణ్ కుమార్, జాడి వెంకట్, సిద్దబోయిన సాగర్, సుధాకర్, బుట్టాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు, యూత్ నాయకులు తోట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యూపీఎస్సీ , సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- **అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**



**ఏటూరు నాగారం జూలై 3 (పీపుల్స్ డైరీ) :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెందిన నిరుద్యోగ యువత శిక్షణకు అర్హులని, గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలకు మించకుండా ఉండాలని తెలిపారు. శిక్షణ కోసం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 19న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ యూనివర్సిటీ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని, జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం టిఎస్ఎస్ టియుడివైసిఐఆర్ ఎల్ఈ.సిఓ.ఐ ఎన్ వెబ్సైట్ ను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కొమురయ్య, ఏవో అల్లం రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని నిఘా నేత్రాలు.. దొంగలకు వరం!

- సీసీ కెమెరాలు మూగబోవడంతో నేరస్తులకు స్వేచ్ఛ
- రెండు రోజుల్లో ద్విచక్ర వాహనం, ఆటో చోరీ.. ఆందోళనలో ప్రజలు





**మేడ్చల్ జూలై 03 (పీపుల్స్ డైరీ):-** ప్రజల భద్రత కోసం లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం పనిచేయకపోవడంతో అవి కేవలం అలంకార వస్తువులుగా మారిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు. నేరాలను అరికట్టేందుకు, నేరస్తులను గుర్తించేందుకు అత్యంత కీలకమైన నిఘా వ్యవస్థ నిర్వీర్యం కావడంతో దొంగలు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత రెండు రోజుల వ్యవధిలోనే ఒక ద్విచక్ర వాహనం, ఒక ఆటో చోరీకి గురికావడం పట్టణంలో భయాందోళనకు కారణమైంది. చోరీ జరిగిన తర్వాత దొంగలు ఏ మార్గంలో వెళ్లారు? ఎవరనే విషయాలను సీసీ కెమెరాల ద్వారా గుర్తించాలనుకుంటే, చాలా కెమెరాలు పనిచేయని పరిస్థితి బయటపడింది. దీంతో పోలీసుల దర్యాప్తుకు కూడా ఇబ్బందులు ఎదు-రవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, కాలనీలు, రద్దీ రహదారుల్లో ఏర్పాటు చేసిన కెమెరాలకు సకాలంలో నిర్వహణ లేకపోవడంతో అవి ఒక్కొక్కటిగా పనిచేయకుండా పోతున్నాయని తెలుస్తోంది. నిర్వహణ లోపం కారణంగా ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు సీసీ కెమెరాలు కీలకమైన సాధనం. అవి సక్రమంగా పనిచేస్తే నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను త్వరగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టడం సులభమవుతుంది. అయితే ప్రస్తుతం నిఘా వ్యవస్థ నిర్వీర్యం కావడంతో దొంగలకు ఇది అనుకూలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలోని అన్ని సీసీ కెమెరాలను పరిశీలించి, పనిచేయని కెమెరాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట కొత్త కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల భద్రతను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. స్థానికులు పానుగంటి కిరణ్ ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం చాలా బాధాకరం. దొంగతనం జరిగిన తర్వాత ఫుటేజ్ చూసి నిందితులను గుర్తించే అవకాశం కూడా లేకుండా పోతోంది. అధికారులు వెంటనే కెమెరాలను మరమ్మతు చేసి నిఘా వ్యవస్థను పునరుద్ధరించాలి. స్థానికులు శివ "ఇటీవల వరుసగా చోరీలు జరగడంతో ప్రజల్లో భయం నెలకొంది. సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే దొంగలను త్వరగా గుర్తించే అవకాశం ఉండేది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కెమెరాలు సక్రమంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి."

# కనుల పండుగగా శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



**మేడ్చల్ జూలై 03 (పీపుల్స్ డైరీ):-** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్, కిష్టాపూర్-- పూడూర్ డివిజన్‌లోని అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కనుల పండుగగా ప్రారంభమయ్యాయి. ప్రతిష్ఠాపన కార్యక్రమం లో భాగంగా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ సంజయ శర్మ వైదిక బృందంతో శుక్రవారం ఉదయం మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యా హవాచనం, పంచగవ్య సంస్కారం, రక్షాబంధనం, ఆచార్యాది ఋత్విక్ వరణం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, చతుష్షష్టి యోగినీ సహిత వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండప దేవతల కలశ స్థాపన పూజలు, యంత్రాభిషేకం, మహిళలచే కుంకుమార్చన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, మూలమంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమాల్లో స్థాపిత దేవత హవనం, సూక్త పఠనం, ప్రతిష్ఠాంగ హోమాలు, రుద్రహోమం, ప్రతిష్ఠ విగ్రహాలకు జలాధివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. ఈ మహోత్సవాల్లో కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# సొంతింటి కల నెరవేరిన వేళ ఆనందంలో లబ్ధిదారులు

- ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మౌటం కుమారస్వామి
- ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న పేదింటివారి కల



**కమలాపూర్ జులై 03( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో జంగిలి ఉమా - అశోక్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల అనంతరం వారు కొత్త ఇంట్లోకి అడుగుపెట్టారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అదేశాలతో ఈ శుభకార్యానికి హాజరైన కాంగ్రెస్ పార్టి నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఉమా - అశోక్ దంపతులకు ఆయన శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఇల్లు ఆ కుటుంబానికి సకల సౌభాగ్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ గృహప్రవేశ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధు మిత్రులు, స్థానిక గ్రామస్తులు తరలివచ్చారు. నూతన గృహస్తులను దీవించి శుభాకాంక్షలు అందజేశారు. వచ్చిన అతిథులకు గృహ యజమా నులు ఘనంగా మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మౌటం మొగిలి, మౌటం అశోక్ ,లోకలవేని స్వామి, పలువురు స్థానిక ప్రముఖులు, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# మెండోర పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

- పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి
- ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్,జూలై,03 ( పీపుల్స్ డైరీ) :** శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. మెండోర పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెండోర పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో నిర్మల్ , మెట్ పల్లి ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని యువత డ్రగ్స్ బారిన పడకుండా అనునిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మరియు అన్ని గ్రామాలలో ప్రజలను డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యవంతులను చేయాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24*7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీ జి. జాన్ రెడ్డి , మెండోర ఎస్సై జె. సుహాసిని , సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

## సదానందంను శాలువా తో సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**వీణవంక జులై 03( పీపుల్స్ డైరీ) :** మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీడీఓ ఆఫీస్ కు వచ్చిన చైర్మన్ స్వప్న -సదానందం ను మండల మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ నల్లగొని సతీష్ శాలువా తో సన్మానం చేయడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వీణవంక మండలం లోనీ ప్రభుత్వ కార్యక్రమానికి రావడం పట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని వారు అన్నారు. మండలంలో పార్టీలకతీతంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం ఉన్న తప్పకుండా తనకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

## జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**వీణవంక జులై 03( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రం లోని ఏంపిడిఓ ఆఫీస్ లో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం చేతులమీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్ ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాలకవర్గం సభ్యులు సతీష్ గౌడ్, గ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి జూలై 03 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాల జిల్లా కేంద్రంలో శుక్రవారం డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలకు అనుసరించి మాత్రమే ప్రథమ చికిత్స అందించాలని హెచ్చరించారు, హైవి ఫ్లూయిడ్స్, ఇంజక్షన్లు గాని వివిధ రకాలైనటువంటి యాంటీబయాటిక్స్ ఇవ్వరాదని సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . జిల్లా నందు గల ఆర్.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశీలించాలని వైద్యాధికారులను హెచ్చరించారు కార్యక్రమంలో డాక్టర్ సందీప్ ,డిడిఎం మధు పాల్గొన్నారు. మండల కేంద్రం లోని ఏంపిడిఓ ఆఫీస్ లో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం చేతులమీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్ ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాలకవర్గం సభ్యులు సతీష్ గౌడ్, గ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నేదునూరి సునీల్



**హసన్ పర్తి, జులై 3 (పీపుల్స్ డైరీ) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నేదునూరి సునీల్ శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేసిన సునీల్, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సునీల్‌ను సత్కరించి అభినందించారు. డివిజన్‌లోని సీనియర్ నాయకులు, యువ కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన అధ్యక్షుడు నేదునూరి సునీల్‌కు శుభాకాంక్షలు తెలిపారు

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**ఏటూరు నాగారం జూలై 3 (పీపుల్స్ డైరీ) :** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు, రైతులు , విద్యుత్ వినియోగదారులు విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని టీజీఎన్‌పీడీసీఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), కన్నా రాజు తెలిపారు. తడి చేతులతో మోటార్ స్టార్టర్లను ఆన్/ఆఫ్ చేయరాదని, సర్వీస్ వైర్లకు అతుకులు లేకుండా నాణ్యమైన వైర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన పక్షంలో వెంటనే విద్యుత్ సిబ్బందికి కాని లేదా 1912 టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు ట్రాన్స్‌ఫార్మర్లకు పశువులను కట్ట రాదని, పంటలను కాపాడేందుకు పొలాల వద్ద విద్యుత్తు తీగల మార్చడం చట్ట రీత్యా నేరమని అన్నారు. తడి బట్టలు ఇనుప తీగలపై ఆరబెట్టరాదని, విద్యుత్ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# మహిళా సంఘం వివో భవనానికి భూమిపూజ



**తుమ్మనపల్లి, జూలై 3 (పీపుల్స్ డైరీ) :**హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో మహిళా సంఘానికి సంబంధించిన వివో (VIVO) భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి--రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ కాశిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోతారం భాస్కర్, మాజీ ఎంపీటీసీలు బొక్కల రాంరెడ్డి, యాళ్ల రాజేశ్వర్ రెడ్డి, భవన నిర్మాణ కాంట్రాక్టర్ గొడిశాల రమేష్, వార్డు సభ్యులు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని, మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఇది దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# ఎన్యుమరేషన్ పత్రాలు సక్రమంగా నింపి ఓటు హక్కును పరిరక్షించుకోవాలి



**మేడ్చల్ జూలై 03 (పీపుల్స్ డైరీ):-** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని అత్వెల్లి గ్రామం 15వ బూత్‌లో స్థానిక బి ఎల్ ఓ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు జాకట బాబు రాజుతో కలిసి బీజేపీ నాయకుడు జాకట ప్రేమ్ దాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాకట ప్రేమ్ దాస్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ పత్రాలను సక్రమంగా నింపి సమర్పించడం ద్వారా తమ ఓటు హక్కును బాధ్యతగా పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్థానిక బిఎల్ఓలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు. లేదంటే నిర్ణయించిన గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయడం కష్టసాధ్యమవుతుందని పేర్కొన్నారు.అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్యుమరేషన్ ప్రక్రియను సులభతరం చేసే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌తో ప్రమాద ముప్పు




**మేడ్చల్, కీసర, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామంలో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానికులు కీసర సర్కిల్-1 కార్యాలయంలో అధికా రులకు వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలంలో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటంతో చిన్నారులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. వెంటనే అన్ని తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌ను గుర్తించి కవర్లు ఏర్పాటు చేయాలని, అలాగే డివిజన్-1 పరిధిలోని అన్ని గ్రామాల్లో నెలకు ఒకసారి మ్యాన్‌హోల్ కవర్లను తనిఖీ చేసి, దెబ్బతిన్న లేదా కనిపించని కవర్లను తక్షణమే మార్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, ఎర్ర సాయిలు విజ్ఞప్తి చేశారు.

# నూతన బాధ్యతలతో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం నూతన డివిజన్ అధ్యక్షులు



**మేడ్చల్ జూలై 03 (పీపుల్స్ డైరీ):-** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో 297, 298 డివిజన్‌లకు నూతన అధ్యక్షుల నియామకం స్థానిక నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నడికోప్పు నాగరాజు (చాప రాజు), రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ని, మాజీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సం దర్భం గా వారు మాట్లాడు తూ, పార్టీ తమపై ఉంచిన విశ్వా సాన్ని నిలబెట్టు కుం టామని, ప్రజల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు కార్యకర్తల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. నూతన కమిటీల ఏర్పాటు ద్వారా పార్టీ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మరింత వేగవంతం అవుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉ దండపురం సత్యనారాయణ, రాఘవేందర్ గౌడ్, చీర్ల రమేష్, బాల్ రెడ్డి, రేగు రాజు, నడికోప్పు బాలమల్లేష్, ధాత్రిక లింగం, పానుగంటి మహేష్, హన్మంత్ రెడ్డి, యాదగిరి, సాటే నరేందర్, శ్రవణ్ కుమార్ గుప్తా, శ్రీకాంత్, రఘుపతి రెడ్డి, గౌడవెల్లి రవీందర్ గౌడ్, చంద్రయ్య గౌడ్, కౌడే మహేష్, లక్ష్మణ్ గౌడ్, నడికోప్పు రంజిత్, మరిగెల బాబు, తొంట యాదయ్య, పేగుడ శ్యామ్, పత్తి శంకర్, కటికే వినయ్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను అభినం దించారు.

# రోడ్డున పడ్డ డైట్ ఉద్యోగుల కుటుంబాలు

**మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంది ఇందుకా ?**

**ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాద్ ,**

**బాల్కొండ,జూలై,03( పీపుల్స్ డైరీ) జులై 3:-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా విద్య శిక్షణ" డైట్ "కళాశాలలో వివిధ పాఠ్యంశాలను భోదిస్తున్న గెస్ట్ ఫాకల్టీ,తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్న అధ్యాపకుల కుటుంబాలు విదిన పడ్డాయి.దీంతో మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంది ఇందుకా ? అని డైట్ ఉద్యోగులు ఆవేదనని వ్యక్తం చేస్తున్నారని జాతీయ వ్యాయమ విద్య మైత్రి సంగం,తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్య గౌడ్, శుక్రవారం హైదరాబాద్ నుండీ ఆదిలాబాద్ వేలుతు బాల్కొండ లో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింగ్ రావు ఆదిలాబాద్ కు వెళ్లే ముందు మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలన్ ఐ.ఏ.ఎస్ జారి చేసిన ఉత్తర్వు నెం.33/యన్ 1/టి. ఎస్. ఈ. ఆర్. టి /2026, తేదీ 28-06-2026 ప్రకారంగా రాష్ట్రవ్యాప్తంగా డైట్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫాకల్టీ లెక్చరర్ లతో పాటు ఫిజికల్ డైరెక్టర్లను తిరిగి విధుల్లో తీసుకోరాదని వీరి స్థానాల్లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గజిటెడ్ హెడ్మాస్టర్ లను స్కూల్ అసిస్టెంట్లను ఫిజికల్ డైరెక్టర్లను పొరుగు సేవలుగా నియమాక పద్ధతిలో తీసుకోవాలని ఉత్తరువు జారీ చేశారు దీంతో ఎన్నో సంవత్సరాలనుండి పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగుల కుటుంబాలు విదినపడి ఆందోళన చెందుతున్నారని సత్య గౌడ్ , ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగా ఉంటూ ఆయనకు వ్యతిరేకంగా పై ఉత్తర్వులు ఇచ్చారా తెలియడంలేదని దీంతో విదిన పడ్డ ఉద్యోగుల కుటుంబాలు ఎలా జీవించాలని ప్రశ్నిస్తున్నారు. పైగా ఏ ఉద్యోగానికి కూడా డైట్ గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల వయసు మీరు పోయిందని తిరిగి డైట్ ఉద్యోగుల్ని విధుల్లోకి తీసుకొని కాంటాక్ట్ పద్ధతిలో ఐదు సంవత్సరాలు పని చేసిన తర్వాత శాశ్వత ఉద్యోగులుగా నియమించితే రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మీ సత్య గౌడ్ నరసింగ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇది ఇలా ఉండగా ఇదివరకు పనిచేసిన గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగుల భార్యలు కుటుంబంలోని అమ్మానాన్నలు తమ కుటుంబాలని పోసించుకొనేందుకు కొందరు ఉపాధి హామీ పనికి,మరి కొందరు తాపీ మేస్త్రిల వద్ద రోజు వారి కూలికి వెళ్తు,మరి కొందరు బీడీలు చుట్టే పనిని చేపట్టడం జరుగుతుందని ఇలా రాష్ట్ర వ్యాప్తంగ "డైట్" గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేతనంతో పని చేస్తున్న అధ్యాపకుల కుటుంబాలు వీధిన పడి తినడానికి ఆహార కొరత ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూనే రాష్ట్ర వ్యాప్తంగ డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేత నంతో పని చేస్తున్న అధ్యాప కులకు గత 8 నెలల నుండి వేతనాలు లేవని అనేక మంది గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేత నంతో పని చేస్తున్న ఉద్యోగులు తమ కుటుంబాలని పోసించు కొనేందుకు 2/- నుండి 3/- రూపా యల వడ్డీకి తెచ్చుకొని తమ కుటుంబాలను పోసించు కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

**గత ఏడాది హై కోర్టు లో కూడా**

గత సంవత్సరమే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆగాల మేఘాల మీద డైట్ కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగుల నియమాకం కోసం పత్రికా ప్రకటన లు ఇవ్వాల ని సర్కులర్ ఆర్. సి.నం 55/టీ1/టీ. ఎస్. సి. ఈ. ఆర్. టీ./2020,తేదీ 10-06-2025.జారీ చేయడంతో గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగు ల్లో (21) కొందరు ఉద్యోగులు గత విద్యా సంవత్సరమే కూడా సర్వీస్ లో కొనసాగించాలని హైకోర్టును 01-05-2025 న ఆశ్రయించగా పిటిషన్ నం 14145/ 2025 ప్రకారంగా కోర్ట్ విచారణ చేపట్టింది.ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో తో పాటు సీనియర్ నాయకులైన కేశవరా వు గార్లకు విన్నవించుకోగ వారూ తమ సమస్యలపై ముఖ్యమంత్రి తో విన్నవిస్తామని హామీ ఇవ్వడంతో గత ఏడాది డైట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్నారని వారు వివరించారు.

**ముఖ్య మంత్రి ఆదుకోవాలి**

రాష్ట్ర వ్యాప్తంగా డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ,కాంట్రాక్టు గ పనీ చేస్తున్న తమను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మా కుటుంబాలని ఆదుకోవాలని గెస్ట్ ఫాకల్టీ,కాంట్రాక్టు ఉద్యోగులు పత్రిక ప్రముఖంగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.మేము గత కొన్ని ఏళ్లుగా మా ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తారనే ఆశతో డైట్ కళాశాలల్లోనే పనీ చేస్తున్నారని వారు వివ రించారు.

# చీర్యాల్ డబుల్ బెడ్రూమ్ కాలనీలో కోతుల వీరంగం



**మేడ్చల్ కీసర జూలై 03 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, చీర్యాల్ గ్రామంలోని డబుల్ బెడ్రూమ్ కాలనీలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. సుమారు 50కి పైగా కోతుల గుంపు కాలనీలో సంచరిస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని నెలలుగా కోతులు ఇళ్లలోకి చొరబడి బియ్యం, కూరగాయలు, తినుబండారాలు ఎత్తుకెళ్లడంతో పాటు, చిన్నారులు, మహిళలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని తెలిపారు. టెర్రస్‌పై ఆరేసిన బట్టలను చింపేయడం, వాటర్ ట్యాంకుల మూతలు తీసి నీటిని కలుషితం చేయడం, బైక్‌లు, కార్ల అద్దాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని వాపోయారు.వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై పలుమార్లు అటవీ శాఖ, గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపించారు."పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే భయంగా ఉంది. కోతులు గుంపులుగా వచ్చి దాడి చేస్తుండటంతో అధికారులు వెంటనే స్పందించి వాటిని పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి" అని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# శ్రీరంగవరం క్రీడాప్రాంగణం అభివృద్ధికి ఆర్థిక సహాయం



**మేడ్చల్ జూలై 03 (పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో యువతకు క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న శ్రీరంగవరం క్రీడాప్రాంగణం అభివృద్ధి పనుల కోసం మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తన వంతు సహాయంగా రూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని గ్రామ యువకులకు అందజేశారు.ఈ సందర్భంగా యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించిన ఆయన, గ్రామాల్లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మల్లారెడ్డి అందించిన ఆర్థిక సహాయానికి గ్రామ యువకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# బండ్లగూడలో ఘనంగా ప్రారంభమైన ఫస్ట్ రైడ్ స్కేటింగ్ అకాడమీ

**ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్ -- కోచ్ రోహన్ ఆధ్వర్యంలో స్కేటింగ్ శిక్షణకు శ్రీకారం**



**మేడ్చల్ కీసర జూలై 03 (పీపుల్స్ డైరీ) :**కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఫస్ట్ రైడ్ స్కేటింగ్ అకాడమీ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బండ్లగూడ మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, సాయంత్రం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, చిన్నారుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో స్కేటింగ్ వంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు నాణ్యమైన క్రీడా శిక్షణ అందించే ఇటువంటి అకాడమీలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అకాడమీలో కోచ్ రోహన్ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతుల్లో స్కేటింగ్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# మరుగు దొడ్లు లేక విద్యార్థుల ఇబ్బంది

**భవన యజమాని పై ఎమ్మెల్యే ఆగ్రహం ..**

**రేగొండ జూలై 03 పీపుల్స్ డైరీ :** విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రైవేటు భవనంలో కొనసాగుతుండటంతో మరుగుదొడ్ల సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారంతో నేరుగా పాఠశాలకు చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే భవనం యజమానిని పిలిపించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులను ఇబ్బందులగు గురిచేస్తే సహించేది లేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గాంధీనగర్ వద్ద సమీకృత (ఇంటిగ్రేటెడ్) పాఠశాల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవిత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వ్యాపార సంస్థలు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

## డిఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో బల్దియా కమిషనర్ టి.వెంకన్న సమావేశం



**మట్టెవాడ, జూలై 03 (పీపుల్స్ డైరీ):** నగరంలోని వ్యాపార సంస్థలు (కమర్షియల్ నిర్మాణాలు) ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అభిప్రాయపడ్డారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో డిఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిఆర్ఎఫ్ అధికారులు ప్రతి నెల కచ్చితంగా పీరియాడికల్ తనిఖీలు చేపట్టాలని, నగరంలోని కమర్షియల్, రెసిడెన్షియల్ వాసులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించి రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా వారికి నోటీసులు అందచేసి స్నేహపూర్వక వాతావరణంలో అవగాహన కల్పించాల ని, నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించకుండా అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ వారి సహకారంతో తొలగించాలని, ప్రభుత్వ కార్యాల యాలపై అతికించిన వివిధ రకాల పోస్టర్లను శానిటేషన్ సిబ్బంది సహకారంతో తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో సమాచారంలో జాప్యాన్ని నివారించడానికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ డిఆర్ఎఫ్ అధికారులకు వాకీ టాకీలను అందచేయడం జరుగుతుందని, డిఆర్ఎఫ్ సిబ్బందికి అవసర మైన సామాగ్రిని వసతులను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నగ రంలో భవన నిర్మాణాలకు అనుసరిస్తున్న విధి విధానాలను, నిర్మాణ క్రమంలో పాటించాల్సిన ఫైర్ సేఫ్టీ నిబంధన లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చి వేతల తీరును సిటీ ప్లానర్‌ను అడిగి తెలుసుకున్నారు. డిఆర్ఎఫ్ కంట్రోల్ రూంను ఐసిసిసి కేంద్రంలో ఉండేలా ఏర్పాటు చేసి ఐసి సిసి నియంత్రణలో పని చేసేలా చూడాల ని, డిఆర్ఎఫ్ అధికారులు ప్రతి రోజు ఐఎండి (భారత వాతావరణ శాఖ) వారు అందించే వాతావరణ సమాచారాన్ని తెలుసుకుంటూ అందుకు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ రాజ్ కుమార్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్‌రావు సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కొరకు 6న ఛలో హైదరాబాద్



**మట్టెవాడ, జూలై 03 (పీపుల్స్ డైరీ):** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియతో ఓట్ల సర్వే నిర్వహిస్తోందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు అన్నారు. అంటే ఓట్ల సర్వే పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు ప్రక్రియను చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో రామ సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగాహాజరైన సింగారపు బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు పేదలపైన ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. గత 20 సంవత్సరాలుగా వరంగల్ నగరంలో ఇంటి స్థలంలేని నిరుపేదలు దేవాదాయ, ప్రభుత్వ, చెరువు శిఖం భూముల్లో సుమారు 30,000 వేల కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయన్నారు. ఈ 20 ఏండ్లలో ప్రభుత్వాలు మారినా పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు కానీ వారి ఓట్లు వేయించుకోని అధికారంలోకి వచ్చాయన్నారు. నేటికీ కొన్ని గుడిసె సెంటర్ లలో కనీస వసతులు కరెంట్, నీరు, రోడ్లు లేకుండా చీకట్లో కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి మౌలిక సదుపాయలు కల్పించాలని కోరుతూ జూలై 6న ఛలో హైదరాబాద్ కి సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందన్నారు. గుడిసె వాసులందరికి ఇంటీ పట్టాలు,ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే వరకు సిపిఎం పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని బాబు అన్నారు. 6న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, గుడిసెవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుర్గయ్య, కార్యదర్శులు తూర్పాటి కవిత, పల్లపు కోమల, ఓర్సు రేణుక, ఇమ్మడి శ్రీనివాస్, చాగంటి ఉపేందర్, ధైదా పున్నం, చేగొండ రాజు, గాధం లక్ష్మన్, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తీరిన చైతన్య నగర్ తాగునీటి కష్టాలు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు



**కేసముద్రం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని చైతన్య నగర్ కాలనీ వాసుల దీర్ఘకాలిక తాగునీటి కష్టాలు తీరనున్నాయి. కాలనీలో స్వచ్ఛమైన తాగునీరు అందక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై గతంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ నేతృత్వంలో చైతన్య నగర్ కాలనీ వాసులు మరియు మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, కాలనీకి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయించడంతో ప్రస్తుతం అక్కడ వాటర్ ప్లాంట్ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో, మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపేందుకు బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ నేతృత్వంలో చైతన్య నగర్ కాలనీ వాసుల బృందం, మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, వళ్ళందాస్ మహేష్, పెండ్యల రవికుమార్ తదితరులు హైదరాబాద్‌లోని జాటోతు హుస్సేన్ నాయక్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### ఎన్టీఆర్ కాలనీకి కూడా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు హామీ

ఇదే తరుణంలో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ వాసులు సైతం స్వచ్ఛమైన తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని నాయకులు హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. చైతన్య నగర్ తరహాలోనే ఎన్టీఆర్ కాలనీకి కూడా ఒక మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, ఎన్టీఆర్ కాలనీలో కూడా త్వరలోనే వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మందినకి జరిమాన

**మట్టెవాడ, జూలై 03 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 17 మందిని కోర్టులో హాజరు పరచగా వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అంకేశ్వరపు కమలాకర్ రూ.15,500/- జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ముగ్గురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూ.2,500/- జరిమాన విధించినట్లు సీఐ సుజాత వెల్లడించారు.

# గ్రంథాలయ చైర్మన్‌ని కలిసిన ఓ సిటీ వాసులు



**మట్టెవాడ, జూలై 03 (పీపుల్స్ డైరీ):** వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మీసాల ప్రకాష్‌ని శుక్రవారం ఓ సిటీ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఓ సిటీ కాలనీ అభివృద్ధికి సహకరించాలని, అలాగే ఓ సిటీ కాలనీలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కాలనీ పూర్వ అధ్యక్షులు సొల్లేటి శ్రీధర్ రెడ్డి కోరారు. దీనికి చైర్మన్ మీసాల ప్రకాష్ స్పందిస్తూ రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ - మురళీధర్ రావు దంపతుల సహకారంతో తప్పకుండా ఓ సిటీ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రస్తుత కాలనీ అసోసియేషన్ ట్రెజరర్ బజ్జూరి వేణుగోపాల్, సభ్యులు దొంతుల శోభన్, తోట కరుణాకర్, కంచ సంపత్, సూర్యదేవర రాజమౌళి, కూకట్ల సత్యనారాయణ, కంచ కుమార్, గౌడ రాజకొమురయ్య, యుగంధర్ మచ్చర్ల ప్రభాకర్, మెంటల్ రెడ్డి, అశోక్, గణపతి రెడ్డి, శ్రీనివాస్ కడారి సదానందం, ఊరుకొండ శ్రీనివాస్, రవి, సురేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిఆర్టియు సభ్యత్వం ప్రారంభం



**చిట్యాల, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు మండలంలో ఉన్న నవాబుపేట కైలాపూర్ సిఆర్ పల్లి ఏలేటిరామయ్యపల్లి శాంతినగర్ పాఠశాలలలో ప్రారంభించామని చిట్యాల మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్ సూదం సాంబమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పైన విద్యారంగ సమస్యల పైన రాజీలేని పోరాటం పిఆర్టియు సంఘం చేస్తుందని పెండింగ్ డీఏలను త్వరలోనే ఒక మంచి పిఆర్సి ఫిట్మెంట్ను కచ్చితంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చేత అందించే విధంగా పిఆర్టియు జిల్లా శాఖ రాష్ట్ర శాఖ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు చిట్యాల మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే హెల్త్ కార్డులను జారీ చేయాలని పెండింగ్ సిపిఎస్ డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మారం తిరుపతిరెడ్డి చక్ర పాణిహరిప్రసాద్ ఆదర్శ్ దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు మరో అవకాశం...

## జూలై 29 వరకు గడువు పొడిగింపు - ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి

**గణపురం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగాలు చేస్తూనే విద్యను కొనసాగించాలనుకునే వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) మరోసారి అవకాశం కల్పించింది. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల జూలై 29 వరకు పొడిగించినట్లు గణపురం మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందే పదో తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు రెగ్యులర్ విద్యతో సమానమైన గుర్తింపు కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌ను ఒకే విద్యా సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలు, వివిధ పోటీ పరీక్షలకు కూడా ఈ సర్టిఫికెట్లు అర్హత కల్పిస్తాయని వివరించారు. చదువు మానేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు, ఇతర కారణాలతో సాధారణ విద్యను కొనసాగించలేకపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించవచ్చునని వారు తెలిపారు.

# వానల కోసం దేవతలకు జలాభిషేకం..కురిసిన వాన



**చిట్యాల, జులై 3 (పీపుల్స్ డైరీ) :** ఈ వానాకాలంలో వానలను దండిగా కురిపించాలని వేడుకుంటూ చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామంలో శుక్రవారం మహిళలంతా పోచమ్మ తల్లి దేవతకి పెద్దమ్మ తల్లి దేవతకి జలాభిషేకం చేశారు. నెల రోజులు కాలం పోయినా నేటి వరకు వర్షాలు లేకపోవడంతో పంట చేలలో విత్తనాలు మొలకెత్తిలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఒక్కటి కూడా గట్టి వాన పడకపోవడంతో పొడి నేలలో వేసిన విత్తనాలు మొలకెత్తకుండానే మాడిపోతున్నాయని బోర్ల ద్వారా నీటిని అందించాలని ప్రయత్నం చేసినప్పటికీ భూగర్భ జలాలు అడుగంట్టుకోవడంతో బోర్లు మొరాయిస్తున్నాయని చెరువులు కుంటలు ఎప్పుడో ఎండిపోయాయని నీటి చుక్క దొరకక పంటలు పండే పరిస్థితి లేదని దేవతలు కరుణించి వానలు సమృద్ధిగా కురిసేలా పంటలు పండేలా దీవించాలని మహిళలంతా వేడుకున్నారు. దేవతలకు జలాభిషేకం చేసిన అనంతరం కొద్దిసేపటి తర్వాత చిట్యాల మండల కేంద్రంలో వాన కురిసింది. దీంతో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసింది.

# గర్భిణీ స్త్రీలకు సీమంతం..



**కేసముద్రం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం-1 లో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ పప్పుల ఉమారాణి కి ఘనంగా సీమంతం నిర్వహించి గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ, ఉప సర్పంచ్ మాలోత్ జనార్ధన్,గ్రామ పెద్దలు కందునూరి మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్, అంగన్ వాడీ టీచర్ కన్న జయమ్మ, ఆశా వర్కర్ ఎం. స్వరూప, పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు పలువురు గర్భిణీ స్త్రీలు,బాలింతలు, గ్రామ పెద్దలు, పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్థక అక్షరాస్యతస్వర్ణ సహకార వారోత్సవాలు

**కేసముద్రం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ ధన్నసరి సహకార సంఘం ఆవరణలో ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమం, 5వ స్వర్ణ సహకార వారోత్సవాలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకులలో ఖాతా కలిగిన ప్రతి రైతు ఇన్సూరెన్స్ పొందాలని ప్రతి రైతు ఖాతాకు ఈ కేవైసీ చేయించుకోవాలని సహకార బ్యాంకుల ద్వారా రుణాలు పొంది రైతులు అధిక పంటలు వడ్డించి అధిక దిగుబడి పండించాలని రైతులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సధస్సు నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డి సి ఓ విజయలక్ష్మి,డిడిఎం సాయిరాం, ఎల్డీఎం యాదగిరి,డిసిసి బ్యాంక్ శ్రీకాంత్, పిఎసిఎస్ ధనసరి చైర్మన్ మర్రి రంగారావు, పిఎసిఎస్ ధనసరి ఇన్చార్జి సీఈవో ఆకుల రాంబాబు , మనోజ్,సాయి దీక్షిత్, స్వాతి, పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలకు అండగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





**దామెర, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** ఆప్తులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. హనుమకొండ జిల్లా దామెర మండలంలోని దుర్గంపేట, సీతారాంపురం గ్రామాల్లో ఇటీవల మృతిచెంది న గడ్డం మల్లయ్య (పోస్ట్‌మ్యాన్), పెండ్లి అనుదీప్ కుటుంబాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులతో కొద్ది సేపు మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధలో ఉన్న కుటుంబాల కు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**చిట్యాల, జులై 3 (పీపుల్స్ డైరీ) :** శనివారం మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జయశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ చిట్యాల మండలంలోని నాలుగు క్లస్టర్ల నుండి మండల స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు చిట్యాల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం జరిగే మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనవలసిందిగా కోరారు. మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులందరూ ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు చిట్యాల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రిపోర్ట్ చేయాలన్నారు. మండల స్థాయి సీఎం కప్ క్రీడల కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో కబడ్డీ ఖోఖో వాలీబాల్ అథ్లెటిక్స్ చెస్ యోగ క్రీడాంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులందరూ ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
శనివారం, 4 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 119


# భావితరాల సంక్షేమం కోసం
# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**సత్తుపల్లి జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించి వనమహోత్సవ భారీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

- వనమహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలి
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- వనమహోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని పిలుపు
- భావితరాల కోసం మొక్కలు నాటి, సంరక్షిస్తూ
- వాతావరణ మార్పులకు శాశ్వత పరిష్కారం





**ఖమ్మం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో విద్యార్థులు, యువత, ప్రజలతో జేవీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ సభలో నిర్వహించిన కార్యమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంబించారు. ముందుగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జానపద కళాకారుల ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఇంత భారీ స్థాయిలో, ఉత్సాహభరితంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఉత్సాహం కలిగించిందని, ప్రజల భాగస్వామ్యం కలిగిన కార్యక్రమాన్ని చూస్తున్నానని సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, అది ఒక పండుగగా, సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. దీపావళి, దసరా, సంక్రాంతి వంటి పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో, అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా పండుగలా నిర్వహించా లని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడు మొక్కలు నాటుతున్న దృశ్యాన్ని చూసి, తన కోసం కాకుండా భావితరాల కోసం మొక్కలు నాటుతున్నానన్న ఆ వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, యూరప్‌లోని జర్మనీ వంటి దేశాల్లో కూడా తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా రహదారులు దెబ్బతినడం, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం, విచ్చలవిడిగా వనరులను వినియోగించడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. చెట్లు, పక్షులు, నేల, నీటి వనరులు, జీవ వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా మాత్రమే భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే ముఖ్యమని అన్నారు. వనమహోత్సవం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కాం"మని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన ఆస్తి అని, ప్రకృతిని కాపాడితేనే ప్రకృతిమనలను కాపాడుతుందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ముందంజలో ఉందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ భాద్యులు మట్టా దయనంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులున్నారు.

## నేడు దొడ్డి కొమురయ్య వర్ధంతి

**ఖమ్మం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** జూలై 4న ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు**



**ఏన్కూర్, జులై 3(పీపుల్స్ డైరీ) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పిఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని, 2023 జులై నుండి అమలు కావాల్సిన నూతన పీఆర్సీ 36 నెలల కాలం పూర్తి అయినందున ప్రభుత్వం వెంటనే నివేదికను తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల విధివిధానాలు రూపొందించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యత్వ క్యాంపైన్ మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకా యి ఉన్న ఐదు వాయిదాల డిఏలను ప్రకటించాలని,హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యా యుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, బోధించే సబ్జెక్టులలో టెట్ పరీక్షలు నిర్వహించాలని, సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. పాఠశాలలకు యూనిఫామ్స్, టెస్ట్ బుక్స్, వర్క్ బుక్కులు ,నోటు పుస్తకాలు వెంటనే సరిపడా సరఫరా చేయాలని, అల్పాహారాన్ని అందించాలని కోరారు. క్యాంపైన్లో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రామ్ చంద్, పుల్లయ్య, మహమ్మద్ అలీ, రాఘవరావు, శ్రీనివాసరావు , అనురాధ, దివ్యపాల్గొన్నారు.

# సైబర్ కేసులో నిందితురాలి అరెస్టు



**ఖమ్మం, జులై 3 (పీపుల్స్ డైరీ) :** ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 15 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేంద్రం పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే... ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్‌లో పరిచయమై ఆన్లైన్‌లో ఎనమ్ అసెట్ మేనేజ్మెంట్ పోర్టఫోలి లిమిటెడ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 15 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో "2లక్షల రూపాయిలు, అదేవిదంగా వివిధ రాష్ట్రాలలో 38 క్రైమ్ లింక్స్ కేసులలో సుమారు 3 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన అకౌంటు హోల్డర్, అడ్వకేట్ అయిన ఆర్యదాస్ శైలజ, వయస్సు 34 సం: లు కేరళ లోని త్రివేంద్రం సిటీలో అరెస్టు చేసి ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్సైలు రశీజిత్ కుమార్, విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.

# ఉపాధి పథకాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్**

**ఖమ్మం, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి కుట్టు మిషన్, చిన్న వ్యాపారం, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం 2 లక్షల రూపాయల లోపు, గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం లక్ష 50 వేల లోపు ఉండాలని తెలిపారు. కుట్టు మిషన్, చిన్న వ్యాపారం పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీలు జూలై 18 వరకు ్‌ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో కోరారు.

# గంటలోనే తప్పిపోయిన వ్యక్తిని గుర్తించిన ఏన్కూర్ పోలీసులు



**ఏన్కూరు జూన్ 3 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌కు నూకా లంపాడు గ్రామానికి చెందిన వేల్పుల యాకూబ్ తన కుమారుడు వేల్పుల ప్రవీణ్ కుమార్ (21), బీటెక్ విద్యార్థి కనిపించడం లేదని శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ప్రవీణ్ కుమార్ ఘట్కేసర్‌లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతూ శ్రీనివాస్ హాస్టల్‌లో ఉంటున్నాడు. వేసవి సెలవుల సందర్భంగా 13.05.2026న ఇంటికి రావాలని తండ్రి ఫోన్ చేయగా, రెండు రోజుల్లో వస్తానని చెప్పి రాలేదు. అనంతరం ఖమ్మంలో స్నేహితుల వద్ద ఉన్నానని తెలిపాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమారుడిని గుర్తించి తనకు అప్పగించాలని పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కల్లూరు ఏసీపీ శ్రీమతి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు ఏన్కూర్ పోలీసులు వెంటనే స్పందించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గాలింపు చర్యలు చేపట్టారు. సెల్‌ఫోన్ సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఖమ్మం పట్టణంలో గంట వ్యవధిలోనే మిస్సింగ్ వ్యక్తిని సురక్షితంగా గుర్తించి (ట్రేస్ చేసి) పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. మిస్సింగ్ కేసులపై పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తారని, కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# మణుగూరు ఏరియా ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలి

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి**



**మణుగూరు, జూలై 03(పీపుల్స్ డైరీ) :** పినపాక నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని శుక్రవారం హైదరాబాద్‌లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి రెండు కీలక వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా ఆసుపత్రిలో రోజురోజుకూ పెరుగుతున్న రోగుల సంఖ్య, 130 శాతానికి పైగా పడకల వినియోగం, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల తీవ్రత, గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవల అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం 100 పడకలతో కొనసాగుతున్న మణుగూరు ఏరియా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి అదనంగా 50 పడకల వార్డును ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గంలోని గుండాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏర్పాటు చేయాలని మరో వినతిపత్రం ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# హనుమాన్ జ్యువెలర్స్‌లో పోలీసుల భద్రతా తనిఖీలు



**పినపాక, జూలై 3 (పీపుల్స్ డైరీ) :** పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం ఎక్స్‌రోడ్‌లోని హనుమాన్ జ్యువెలర్స్ ను ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ భద్రతా పరంగా తనిఖీ చేశారు. షాప్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, రికార్డింగ్ సక్రమంగా జరుగుతున్నదీ కాదీ పరిశీలించారు. ఈ సందర్భంగా షాప్ యజమానికి భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూసుకోవాలని, నగదు, బంగారు ఆభరణాల భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని సూచించారు. ఈ తనిఖీలు ప్రజల ఆస్తుల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# ఏన్కూరు హైస్కూల్‌ను సందర్శించిన ఆర్జెడి



**ఏన్కూరు జూన్ 3 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆర్ జె డి మదన్ మోహన్ సందర్శించారు. ఇక్కడ తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకునీ ,స్థలాన్ని పరిశీలించారు .హైస్కూల్ లో మొత్తం ఎన్ని గదులు ఉన్నాయి, ఎన్ని గదులను వాడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్లు తదితర వాటిని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసవి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com